# వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడదాం..

## నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

## రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



వరంగల్ జూలై 11 (వాయిస్ టుడే) మన మహోత్సవ కార్యక్రమం అందరి భాగ్యస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ కొండ సురేఖ పిలుపునిచ్చారు. వనమహోత్సవం వజ్రోత్సవం లో భాగంగా వరంగల్ మహానగరక పాలక సంస్థ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ ఈ ఎస్ ఐ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు నాటుటకు గాను మంత్రి మొక్కలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేయం మున్షి వనమ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించరని అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు.

పచ్చదనం పెంచడంలో ప్రజలను ప్రోత్సహించి మొక్కలు నాటడంలో భాగ్య స్వాములు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద వృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. గత నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వన మహోత్సవం వజ్రోత్సవ లోగో ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండే శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం 20 కోట్ల మొక్కలు లక్ష్యం, జిల్లా లక్ష్యం 24 లక్షలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం జిల్లా మొక్కలు నాటడంలో రెండో స్థానంలో ఉందని, ప్రథమ స్థానానికి చేరుటకు కృషి చేయాలన్నారు. రావి, వెదురు, మర్రి, చిందుగా నేరేడు, ఉసిరి, చింతా, వేప మొదలగు 12 ఫీట్ల ఎత్తుగల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. రైతులకు శాండల్ వుడ్ వెదురు ఈత ఆగ్రో ఫారెస్ట్రీ కింద పెంచుకొనుటకు మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆలోచన బాగా ఉన్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోతులు అడవులకు పోవాలంటే అడవిలో పండ్ల మొక్కలు విరివిగా నాటాలని అడవి శాఖ అధికారులకు దేశాలు జారీ చేశామని మంత్రి ఆన్నారు.

ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మానవునికి కూడా ముప్పు వాటిల్లుతుందని, ప్రజలకు చైతన్యం కల్పించే విధంగా డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలించడంలో మార్పు స్వయంగా మన నుండే రావాలని, వివిధ వాణిజ్య దుకాణాల యజమానులతో సమావేశమై ప్లాస్టిక్ నియంత్రణ పట్ల వారిని జాగృతం చేసి అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరలో గ్రేటర్ వరంగల్ పరిధిలో యువకులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నేడు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. గత మార్చి నెలలో మంత్రి కొండ సురేఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరంగల్ పట్టణంలో లక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని 12 ఫీట్ల ఎత్తు గల మొక్కలను పంపిణీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం నిరంతర ప్రక్రియని, చెట్లు నీడనిచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయన్నారు. బర్త్డే ఈవెంట్ల సందర్భంగా ఇళ్లలో పిల్లలచే మొక్కలు నాటించేలా చిన్నప్పటి నుండే అలవాటు చేయించాలన్నారు. గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో సెంట్రల్ మీడియన్, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ , ప్రభుత్వ ఖాళీ స్థలాలలో, చెరువులు, కుంటలలో పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆక్రమణకు గురి కాకుండా ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటడం చేపడుతున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వజ్రోత్సవం వనమహోత్సవం కార్యక్రమం గత 75 సంవత్సరాలుగా చేస్తున్నామని, ఇది ఒక నిర్విరామమైన యజ్ఞం అన్నారు. మొక్కల ప్రాముఖ్యత జీవన విధానం మా భారతీయ సంస్కృతిలో ఉందని, ఈ యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిస్తూ వృక్ష సంపదను పెంచుతూ బయోడైవర్సిటీ పెంచుతూ, పర్యావరణ కాలుష్య సమస్యలు అధిగమిస్తూ సుఖంగా జీవనం సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మంత్రి , మేయర్, కలెక్టర్, డిఎఫ్ ఓ, కమిషనర్ అందరితో కలిసి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, డిఎఫ్ ఓ ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్ జోషి, మరుపల్ల రవి, రామ టీజస్వి శిరీష్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా, అటవీ, ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మా నాన్న నాకు వద్దు

### – తిరిగి అనదాశ్రమానికి వచ్చిన పిల్లలు



జమ్మికుంట జూలై 11(వాయిస్ టుడే): జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన సోమ సారయ్య సత్తమ్మ దంపతులు కలరు. వీరికి ఇద్దరి సంతానం. 2010 సంవత్సరంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ ఫలితంగా భార్య సత్తమ్మను నెట్టివేయడంతో క్రింద పడి మృతి చెందింది. ఈ సమయంలో కుమార్తె పూజ వయసు ఐదు సంవత్సరాలు, కుమారుడు బన్నీ వయసు మూడు సంవత్సరాలు. కోర్టులో కుమార్తె పూజ చెప్పినా సాక్ష్యం మేరకు సోమ సారయ్యకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వచ్చింది. చిన్నారులను చూసుకునేందుకు అప్పటి సీఐ సుందరగిరి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధ శరణాలయం నిర్వాహకులు, గోపగాని వీరస్వామికి వీరి బాధ్యతలు చూసుకోవాలని అప్పగించారు. అప్పటినుండి ఆలనా పాలనా చూసుకుంటూ పెంచి పెద్ద చేయగా ప్రస్తుతం పూజ డిగ్రీ చదువుతుండగా, బన్నీ ఇంటర్ చదువుతున్నాడు. సత్ ప్రవర్తన కలిగిన ఖైదీలను ఈనెల మూడున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా అందులో సోమ సారయ్య కూడా ఉన్నాడు. చిన్నతనంలో స్పందన అనాధ శరణాలయంలో వదిలివేసిన తన పిల్లల వద్దకు వచ్చి ఇకనుండి వారి ఆలనా పాలనా చూసుకుంటానని వారిని నమ్మించి జమ్మికుంట శ్రీరాములపల్లి వెళ్లే గ్రామాల మధ్య ఓ ఇంటిని తీసుకొని అక్కడే రెండు రోజులపాటు ఉన్నారు. మూడవరోజు పిల్లలతో హైదరాబాదు నుండి ఫోను వచ్చింది అకౌంట్లో డబ్బులు తీసుకోవాలి అని నమ్మించి వెళ్లిపోయాడు. రెండు రోజుల అనంతరం పనికి ఫోన్ చేసి మీతో నాకు సంబంధం లేదు. మీరు నాకు పుట్టలేదు.. మీ సర్టిఫికెట్ లో కూడా నా పేరు ఉండకూడదని, హైదరాబాదులోనే మరొక వివాహం చేసుకొని పిల్లలను కని వారికి నా ఆస్తిని అప్పగించుతానని తెలియజేశాడు. దీంతో ఒ%%కరోజు పాటు ఆ అద్దె ఇంట్లోనే బిక్కుబిక్కుమంటూ బాధపడుతూ చివరకు ఆశ్రమ నిర్వాహకుడు వీరస్వామి వద్దకు వెళ్లి జరిగిందంతా తెలియజేశారు. పెద్ద మనసుతో వారిని హక్కును చేర్చుకొని వారి పోషణ బాధ్యతలు తానే చూసుకుంటానని, నమ్మించి పిల్లలను మోసం చేసిన కసాయి తండ్రిని తిరిగి వచ్చిన పిల్లలు అంగీకరించనంటూ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ 14 సంవత్సరాల తర్వాత మా దగ్గరికి వచ్చిన నాన్న మాటలు నమ్మి వెళ్లామని రెండు రోజుల తర్వాత తన కసాయి బుద్ధిని చూపెట్టి నాన్న అనే మాటకే కళంకం తెచ్చేలా ప్రవర్తించాడని రోదిస్తూ తెలిపింది. ఆశ్రమంలో పెరుగుతున్న ఇద్దరి అనాధల పట్ల ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట జూలై 11(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలని జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం మరియు సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో చిన్నారులకు పళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టి కేక్ కట్ చేస్తూ, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు లు పాల్గొని మాట్లాడుతూ.సామాన్య కార్యకర్త నుండి కోపరేట్ డైరెక్టర్గా, కరీంనగర్ కార్పొరేటర్ గా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా అట్టడుగు ప్రజానీకానుండి వచ్చిన నాయకుడే మన బండి సంజయ్ ని పేద ప్రజల కష్ట -సుఖాలను తెలుసుకొని సాయం చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి జన్మదిన అనేకం నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేణి రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల ఉపాధ్యక్షుడు భీమిరి కిషన్ రావు, లింగమూర్తి, నవీన్ తత్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



జమ్మికుంట జూలై 11(వాయిస్ టుడే): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు జమ్మికుంట పట్టణం అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో కేక్ కటింగ్ చేయడం జరిగినది. కొత్తపెల్లి స్పందన అనాధ ఆశ్రమం లో పండ్ల పంపిణీ, ఆభాది జమ్మికుంట లో పండ్ల పంపినీ జరిగాయి. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కోరే రవీందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఎదుల పురం అశోక్, ఇటికల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, కైలాస కోటి గణేష్, కొమ్ము అశోక్, రావుల శ్రీనివాస్, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, గిరవేణి విజేందర్, కొండ్లె నాగేష్, పత్తి జనార్ధన్ రెడ్డి, బూరుగుపల్లి రామ్, ఊడుగుల రవికుమార్, రాచపల్లి ప్రశాంత్, శీలం జయప్రకాష్, ఎర్ర వెంకటేష్, నాగపూర్ విజయ్, ముకుంద సుధాకర్, అప్పల రవీందర్, కన్నె బోయిన బద్రి ఉడుగుల మహేందర్ వీణవంక శివ యాంసాని సమ్మయ్య తాళ్ల పెల్లి తిరుపతి పోలు వెంకటేష్ మంతిని అశోక్ రాపర్తి అఖిల్ కనుమల లక్ష్మి కొండ్ర సులోచన సృజన శ్రీ కేశ సరూప బొజ్జ శరత్ మురికి మహేష్ రామస్వామి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రికి లేక

### ఏఐఎస్బి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్



హుజూరాబాద్ జూలై 11(వాయిస్ టుడే): పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏడువేల ఒక వంద కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి లేఖలు రాశారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ రాక లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రైవేట్ జూనియర్ కాలేజీలు సైతం మూసివేసే పరిస్థితి ఉందని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఫీజురియంబర్స్మెంట్ పెండింగ్ మొత్తం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ నాయకులు కుక్కముడి రాజేష్, నీరటి గౌతమ్, శివకుమార్, రమేష్, అనిల్, సందీప్, నవీన్, అంజి, ప్రశాంత్, వినయ్, రోహిత్, సాయికుమార్, అవినాష్, అజయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్న డీఈవో

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 11బీ రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ బోయినపల్లి ఎంఆర్సి లో జరిగిన మండల ప్రధాన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. పాఠశాలలో కూడా విద్యార్థులు నమోదును పెంచాలని నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో మొక్కలను నాటి వాటిని పెంచే బాధ్యత ఉపాధ్యాయులు విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. బోయినపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యాధికారి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ నోడల్ అధికారి శ్రవణ్ కుమార్ ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉషారాణి మిగతా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన బి ఎస్ కే టీం వరసిద్ధి స్వచ్ఛంద సంస్థ

కరీంనగర్ జులై 11(వాయిస్ టుడే )కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ శివారులోని ఆరెపల్లి స్లమ్ ఏరియాలో గురువారం బి ఎస్ కే టీం వరసిద్ధి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బండి సంజయ్ వీరాభిమాని డిగ్రీ విద్యార్థి తొడుపునూరి వరసిద్ధి పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టీం వరసిద్ధి సభ్యులు బండి సంజయ్ అభిమానులు పాల్గొన్నారు.



## అనాధ శరణాలయంలో పండ్లు , బ్రెడ్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్.

కరీంనగర్ జులై 11(వాయిస్ టుడే )బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ఒకటో డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ తీగలగుట్టపల్లి లోని సహాయ అనాధ శరణాలయంలో పిల్లలకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కైలాస నవీన్, కె రామన్న, ఎ శివ ,బండ వేణు, శివరాత్రి రమేష్ , ఈ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధిపేట న్యాయవాది పై పోలీసుల దాడికి నిరసనగా కరీంనగర్ జిల్లా కోర్టు నాయవాదుల విధుల బహిష్కరణ.

కరీంనగర్ జులై 11(వాయిస్ టుడే )రెండు రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న రవి కుమార్ అనే న్యాయవాది పై సిద్దిపేట టూ- టౌన్ పోలీసులు చేసిన దాడికి నిరసనగా గురువారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భార్యభర్తల కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడానికి సిద్దిపేట టూ-టౌన్ పోలీసు స్టేషన్ కు తన క్లయింట్ ను తీసుకొని వెళ్లగా అక్కడ విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ హైకోర్టు ఉత్తర్వులను భేఖాతర్ చేస్తూ నోటికి వచ్చినట్లు భూతులు తిట్టగా అట్టి సంఘటనను న్యాయవాది తన మొబైల్ లో చిత్రికరిస్తుండగా అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ న్యాయవాది రవి కుమార్ పై చేయి వేసుకోవడన్ని తప్పు పడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి న్యాయవాదికి మద్దతుగా నిలిచి సంబంధిత పోలీస్ అధికారి పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిరుకోవెల రఘువీర్, సీనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, జూనియర్ కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదుల డి. మల్లయ్య, రూపిరెడ్డి దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్ రావు, అజయ్ చక్రవర్తి, బద్దం రామ్ రెడ్డి, శ్రీధర్ రావు, శ్రీనివాస్ కొత్త ప్రకాష్, స్వామి, విల్సన్, మునీష్, మహిళ న్యాయవాదులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్ జులై 11(వాయిస్ టుడే )మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు మరియు గోపాల్ రావు పేట్ గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురం లావణ్య, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని స్థానిక రిషి కాన్వెంట్ స్కూల్లో స్కూల్ పిల్లల మధ్య చిన్నారుల కేరింత ల సమక్షంలో కేక్ కటింగ్ చేసి దాదాపు 150 మంది పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు మరియు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురం లావణ్య మాట్లాడుతూ ముందుగా కర్రెసత్తా ప్రసన్న జన్మదిన వేడుకలు రిషి కాన్వెంట్ స్కూల్లో చిన్నారుల మధ్య ఇంత ఘనంగా నిర్వహించుకోవడానికి సహకరించిన రిషి కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపల్ చిన్నప్ప మరియు శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా మహిళా కాంగ్రెస్ పక్షాన పార్టీకి ఎన్ని లేని సేవలు చేసిన ఘనత సత్య ప్రసన్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా మహిళల పట్ల జరుగుతున్న దాడులను ధిక్కరిస్తూ తోటి మహిళలందరికీ ఎంతో స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.